వడ్డి ఓంప్రకాశ్ నారాయణ

# వెండితెరపై విరిసిన స్వర్ణకమలం

తెలుగు సినిమా చరిత్రలో కళాతపస్వి కె. విశ్వనాథ్‌ది సువర్ణ అధ్యాయం. ఆయన దర్శకత్వం వహించిన తొలి చిత్రానికి 'ఆత్మగౌరవం' అనే పేరు ఏ ముహూర్తాన పెట్టారో కానీ దానికి తగ్గట్టే తెలుగు సినిమా గౌరవాన్ని అంతర్జాతీయ యవనికపై రెపరెప లాడించారు. కళాత్మక విలువలకు తిలోదకాలిచ్చి సినిమా కమర్షియల్ హంగులను అద్దుకుంటున్న వేళ, త్రికరణశుద్ధితో సినీ సుందరిని సంగీత, సాహిత్య, నృత్యోత్సవాల బాటపట్టించారు విశ్వనాథ్. చిరపురాతన, నిత్యనూతనమైన హిందూధర్మంలోని మౌలిక అంశాలను తన చిత్రాల ద్వారా నవతరానికి అందించారు. ఆయన ఎంత సంప్రదాయవాదో అంతే సంస్కరణవాది కూడా!

ఇవాళ కొందరు కులతత్త్వంపై చిత్రాలను తెలియచేసే ప్రయత్నంచేశారు. ఇది అందరివల్ల సాధ్యమయ్యే పనికాదు. గతంలో కొందరు ప్రముఖ దర్శకుల జీవితచరిత్రలు రాశారు. మరికొందరు ఆయా దర్శకులపై వచ్చిన వ్యాసాలను సంకలనం చేశారు. ఇంకొందరు దర్శకుల చిత్రాలు, వాటి రూప కల్పన వెనుక ఉన్న కథా కమామీషులను పుస్తకాలుగా తీసుకొచ్చారు. కానీ ఇది వాటన్నింటికంటే పూర్తి భిన్నమైంది. ఇదో అభిమాని హృదయావిష్కరణ. తన జీవితాన్ని ప్రభావితం చేసిన ఓ గొప్ప దర్శకుడి సినిమాలకు సంబంధించిన అంశాలను గుర్తు చేసుకుని, మరోసారి మధించి పుస్తకంగా రాయడ మంటే.. తనలో తాను సంగమించడం లాంటిది. ఇందులోని ప్రతి వాక్యంలోనూ ఆ అనుభూతి మనకు కనిపిస్తుంది. అయితే రచయిత చాలా వినమ్రంగా కె. విశ్వనాథ్, ఆయన చిత్ర బృందం కూడా చూడని ఎన్నో కొత్త కోణాలను రచయిత దర్శించి, తాను ఆస్వాదించి, వాటిని పాఠకుల ముందు ఆవిష్క రించారు. అందుకే అనామకుడు పేరుతో ఈ రచన చేసిన డా. ఎ.ఎస్. రామశాస్త్రి 'సనామకులు' అంటూ 'సిరివెన్నెల' సీతారామశాస్త్రి కితాబిచ్చారు. 'విశ్వనాథ్ గారంటే ప్రేమ, భక్తిని మించిన పిచ్చితో ఈ ఉద్గ్రంథం రాశారని, ఇది పి.హెచ్.డి.కి ఏ మాత్రం తక్కువ కాని పరిశోధక గ్రంథమ'ని ప్రముఖ రచయిత, నటుడు, దర్శకుడు తనికెళ్ల భరణి సర్టిఫికెట్ ఇచ్చారు.

'విశ్వనాథ్ విశ్వరూపం' గ్రంథంలో కళాతపస్వి సినిమాలలోని పది ప్రత్యేకతలను రచయిత ఎంపిక చేసుకుని విశ్లేషించారు. అలానే 'శంకరాభరణం' చిత్రాన్ని సమూలంగా విశదీకరించారు. ఇక ఆ

రూపొందిస్తూ, గొప్ప సంస్కర్తలుగా గుర్తింపు తెచ్చుకోవడానికి తహతహలాడుతున్నారు. కె. విశ్వనాథ్ తెరకెక్కించిన చిత్రాలను ఒక్కసారి తరచి చూస్తే సమాజంలోని అసమానతలను, సాంఘిక దురాచారాలను ఆయన ఎంతగా ఎత్తిచూపారో అర్థమవుతుంది. వాటిని రూపుమాపే క్రమంలో ఆయన చేసిన పోరాటం కన్నుకు కన్ను పీకేది కాదు, ఒక చేతిలో ఎర్రజెండా, మరో చేతిలో తుపాకీ పట్టుకుని తీర్పు చెప్పేది అంతకన్నా కాదు. సాటి మనిషిని మనిషిగా గుర్తించమని ఓ తండ్రి చెప్పే హితబోధలాంటిది. తోటి మహిళను గౌరవించమని అమ్మ చెప్పే కమ్మని మాట లాంటిది. సమాజహితాన్ని కాంక్షించి, ఎక్కడ రోగముందో తెలుసుకుని అక్కడ శస్త్ర చికిత్స చేసిన వెండితెర శుశ్రుతుడు కె. విశ్వనాథ్. అటువంటి కళాతపస్విని అభిమానించని, ఆయన సినిమాలను ఆస్వాదించని వారు ఎవరుంటారు!?

'అనామకుడు' పేరుతో ఎన్నో కథలు, నవలికలు, శ్రవ్య నాటికలు రాసిన డాక్టర్ ఎ.ఎస్. రామశాస్త్రి కళాతపస్విపైన, ఆయన చిత్రాలపైన తనకున్న అభిమానాన్ని పుస్తకరూపంలో వ్యక్తం చేశారు. 'విశ్వనాథ్ విశ్వరూపం' పేరుతో ఓ అపురూపమైన గ్రంథాన్ని తెలుగువారి ముందుకు తెచ్చారు. పదమూడేళ్ల ప్రాయంలో కె. విశ్వనాథ్ చిత్రాలు చూస్తూ పెరిగిన రామశాస్త్రి తన షష్టిపూర్తి సందర్భంగా ఆయన చిత్రాలను వివిధ కోణాలలో విశ్లేషిస్తూ దీనిని రూపొందించారు. ఇది విశ్వనాథ్ జీవిత చరిత్ర కాదు. ఆయన చిత్రాలకు సంబంధించిన సంపూర్ణ సమాచార గ్రంథం కూడా కాదు. అయితే కె. విశ్వనాథ్ తెరకెక్కించిన కొన్ని చిత్రాలను తీసుకుని, వాటిలోని గొప్ప గుణాలను ఈ తరం పాఠకులకు




**పుస్తకం:** విశ్వనాథ్ విశ్వరూపం
**ప్రచురణ:** అపరాజిత పబ్లికేషన్స్, హైదరాబాద్.
**వెల:** రూ. 1000
అన్ని ప్రధాన పుస్తక విక్రయ కేంద్రాలలో….
డిజిటల్ కాపీ
**వెల:** రూ. 500
**లభించు చోటు:**
kinige.com, asramasastri.com

'ఈ పుస్తకం చదివే పాఠకుల కంటే విశ్వనాథ్ గారి చిత్రాల గురించి నాకు ఎక్కువ తెలుసునేమోనన్న భ్రమ కానీ, తెలుసునన్న అహంకారం కానీ అణువంత కూడా లేవు. ఆయన దర్శకత్వ సౌందర్యాన్ని ఆయన అభిమానులందరం కలిసి ఆస్వాదించడానికి ఈ చిరుపుస్తకం ఒక ఉపకరణం అవుతుందనీ, అవ్వాలనీ నా ఆశ' అని తెలిపారు. నిజానికి దర్శకులు

సినిమాకు ముందు విశ్వనాథ్ తెరకెక్కించిన ఐదు చిత్రాలను, ఆ తర్వాత రూపొందించిన ఐదు చిత్రాల కథలను, అందులోని గొప్పతనాన్ని విడమర్చి చెప్పారు. ఆ పది చిత్రాలలోని పది పాటలను సోదాహరణంగా వివరించారు. విశ్వనాథుని చిత్రాలలోని పది మరపు రాని సన్నివేశాలను పేర్కొన్నారు. ఆయన చిత్రాలకు పనిచేసిన సహ కళాకారులను పది విభాగాలుగా చేసి వారి గొప్పతనాన్ని తెలియచేశారు. విశ్వనాథ్ కథానాయకులను కూడా ఓ ఉపభాగంలో తెలిపిన రామశాస్త్రి, కథానాయికలకు ఓ ప్రత్యేక అధ్యాయం కేటాయించాడం విశేషం. 'అందానికి అందాలు' అనే శీర్షికలో పదిమంది కథానాయికల నటనను, ఆయా పాత్రల స్వరూప స్వభావాలను తెలిపారు. ఇక అను బంధం కింద విశ్వనాథ్ సినీ ప్రస్థానాన్ని వివరించారు. ఆయన పనిచేసిన చిత్రాలు, తెలుగు, హిందీ భాషల్లో ఆయన రూపొందించిన యాభై చిత్రాల పేర్లు, నటించిన సినిమాల వివరాలు, అందుకున్న బిరుదులు, పొందిన పురస్కారాలను తెలిపారు.

విశ్వనాథ్ అన్నా, ఆయన చిత్రాలన్నా డా.ఎ. ఎస్. రామశాస్త్రికి ఎంతటి అభిమానమో ఈ పుస్తకం చూస్తే అర్థమవుతుంది. అంతేకాదు, ఆయన కుటుంబ సభ్యులకు సైతం విశ్వనాథ్ పట్ల ఉన్న అవ్యాజమైన ప్రేమ ఈ గ్రంథాన్ని చూస్తే తేటతెల్లమవుతుంది. రామశాస్త్రి కుమార్తె అపరాజిత వేసిన విశ్వనాథ్ చిత్రం ఈ పుస్తక ముఖచిత్రం కావడం విశేషం. స్వతహాగా రామశాస్త్రి మంచి రచయిత కావడంతో ఈ పుస్తకం తొలిపేజీ నుండి తుదిపేజీ వరకూ ఆపకుండా చది వింపచేస్తుంది. కె. విశ్వనాథ్ అభిమానులే కాకుండా, తెలుగు సినిమా పట్ల అభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ కొని, చదివి, దాచుకోవలసిన పుస్తకం ఇది. ★